క్లుప్తంగా

గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం



నాగుల సత్యనారాయణ గౌడ్‌ను సన్మానిస్తున్న పెద్దూరు గౌడసంఘం ప్రతినిధులు

సిరిసిల్లటౌన్: జిల్లాలోని పెద్దూర్ రేణుకా ఎలమ్మ ఆలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. గురువారం పెద్దూరు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం నిర్వహించారు. కార్యక్రమంలో గౌడసంఘం అధ్యక్షుడు సల్లూరి మురళిగౌడ్, ఉపాధ్యక్షుడు ముషకం నర్సయ్య గౌడ్, గౌడ సంఘం డైరెక్టర్లు, పెద్ద మనుషులు, సర్దైన సేన యువత సభ్యులు, గౌడ సంఘం సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.
ఎల్లారెడ్డిపేట: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్‌ను కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్‌రెడ్డి ఎల్లారెడ్డిపేటలో ఘనంగా సన్మానించారు. గ్రంథాలయం అభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రంథాలయం అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. నాయకులు గంట వెంకటేశ్ గౌడ్, రాములు తదితరులున్నారు.

అయ్యప్ప మహా పడిపూజ



ఇల్లంతకుంట : మండలకేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్పస్వామి ఆలయంలో గురువారం అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. వల్లంపట్ల గ్రామానికి చెందిన నాంపల్లి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండలంలోని అయ్యప్ప స్వాములు గ్రామస్తులు పాల్గొన్నారు. గురుస్వాములు బిల్ల రఘుస్వామి, ఎర్రోజు గోపాలాచారి, ఈదుల రవీందర్ రెడ్డి, చక్రధర్ రెడ్డి, కట్ట ఎల్లారెడ్డి, భూపతి, తదితర స్వాములు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి బండి సంజయ్ చిత్రపటానికి క్షీరాభిషేకం



తంగళ్లపల్లి: బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రావు మాట్లాడుతూ మండల అభివృద్ధికి రూ.1.75 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు బండికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఇటుకల రాజు, మహేందర్, కాశీచరణ్, కోడం భవిత, కన్నె అరుణ్ కుమార్, కొసిని వినయ్, అమరగొండ రాజు, శ్రీను, బాలమల్లేశం, రాజు, మధుసూదన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇసుక రవాణాదారుడి రిమాండ్

కోనరావుపేట: వట్టిమల్లకు చెందిన బాణాల రమేశ్ మూలవాగు నుంచి గురువారం ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎస్సై ప్రశాంత్‌రెడ్డి కేసు నమోదు చేసి రమేశ్‌ను రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

యువకులు క్రీడల్లో రాణించాలి

కోనరావుపేట: యువకులు క్రీడల్లో రాణించాలని బీజేపీ మండలాధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ అన్నారు. కోనరావుపేట మండలశాఖ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మిర్యాల్‌కార్ బాలాజీ వట్టిమల్ల బీజేపీ నాయకులు, కార్యకర్తలు సత్కరించారు. వట్టిమల్ల జరుగుతున్న క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించారు. బీజేపీ నాయకులు భైరగోని సురేశ్, బూత్ అధ్యక్షుడు జెట్టి విజేయ్, ఎడ్ల సుధాకర్, శ్రీనివాస్, శ్రీకాంత్, జెట్టి హనుమాన్లు, వేణు, గ్యారశేఖర్, జలపతి, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వారసంతకు టెండర్ వేయండి

ఇల్లంతకుంట: ఇల్లంతకుంట గ్రామపంచాయతీ పరిధిలోని కూరగాయల వారసంతకు టెండర్ వేయకుండా ప్రైవేట్ వ్యక్తికి అప్పగించడం సరికాదని గ్రామానికి చెందిన దయ్యాల రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గతేడాది ఏప్రిల్ నుంచి గ్రామ పంచాయతీ సిబ్బంది వారసంత డబ్బులు వసూలు చేస్తూ నెలరోజుల క్రితం ప్రైవేటు వ్యక్తికి అప్పగించడం సరికాదన్నారు. వెంటనే కూరగాయల సంతకు రీటెండర్ పిలవాలని, గతంలో టెండర్లు పాల్గొన్న రామకృష్ణ ఉన్నతాధికారులను కోరారు.

ఇద్దరికి గాయాలు
వేములవాడఅర్బన్: పట్టణంలోని భగవంతరావునగర్‌లో ఈనెల 14న మంచిర్యాలకు చెందిన శంకర్, రాజేందర్ అటు వైపు నడుచుకుంటూ వెళ్తుండగా స్థానికులు వీరిని అనుమానితులుగా గుర్తించి వారిపై దాడి చేసినట్లు తెలిసింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు తీవ్ర గాయాలైన శంకర్, రాజేందర్‌ను ఆస్పత్రిలో చేర్పించినట్లు తెలిసింది. ఈ సంఘటనపై వేములవాడ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు సమాచారం.

అధికారులు మారినా..?



చందుర్తి : మండలకేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో అధికారులు మారి ఏళ్లు గడుస్తున్నా బోర్డుపై ఉన్న అధికారుల పేర్లు మాత్రం మారడం లేదు. మండల విద్యాధికారిగా పని చేసిన శ్రీనివాస్ దీక్షితులు మారి, నూతన విద్యాధికారిగా వినయ్ కుమార్ మూడునెలల క్రితమే బాధ్యతలు చేపట్టిన ఇప్పటి వరకు బోర్డుపై ఉన్న విద్యాధికారి పేరు కూడా మారకపోవడంతో విమర్శలకు తావిస్తోంది.

కూలేందుకు సిద్ధంగా..!



గంభీరావుపేట: గంభీరావుపేట మండలకేంద్రంలోని అతిథి గృహం శిథిలావస్థకు చేరింది. దీంతో ఎప్పుడు కూలుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయాల ఎదుట ఉన్న భవనం వద్ద నిత్యం ఎంతోమంది తిరుగుతుంటారు. గతంలో రెవెన్యూ కార్యాలయం నిర్వహించారు. ప్రస్తుతం ఖాళీగానే ఉంటుంది. అయితే పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ప్రమాదం జరగకముందే అధికారులు పురాతన భవనాన్ని కూల్చివేయాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



మోటారు వాహనాల అధికారి పృథ్వీరాజ్ వర్మ, మోటార్ వాహనాల కార్యాలయం సిబ్బంది వేణు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి: రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చని మోటార్ వాహనాల తనిఖీ అధికారి జి.వంశీధర్ అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మండలకేంద్రంలో వాహనాదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. అతివేగంతో ప్రమాదాలు జరుగుతాయన్నారు. మద్యం తాగి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ.. వాహనాలు నడపవద్దని సూచించారు. కార్యక్రమంలో సహాయక

ప్రత్యేక పూజలు



ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని శివాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన గజస్తంభానికి అర్చకుల సమక్షంలో మేకనాలను గురువారం అమర్చారు. ఆలయంలో అర్చకులు దయానంద్‌శర్మ, కృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గజస్తంభానికి మేకనాలను అమర్చిన అనంతరం భక్తులు పెద్దసంఖ్యలో మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు మేగి నర్సయ్య, నందికిషన్, బొమ్మకంటి శ్రీనివాస్, బొమ్మకంటి రవీందర్, బచ్చు ఆంజనేయులు, వెంకన్న, రాజయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, గోదాగోష్టి సభ్యులు పాల్గొన్నారు.

గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక



సమావేశంలో పాల్గొన్న అధికారులు

గంభీరావుపేట: ప్రభుత్వం త్వరలో అమలు చేయనున్న కొత్త పథకాలకు లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయనున్నట్లు అధికారులు తెలిపారు. మండల ప్రత్యేకాధికారి రాఘవేందర్ ఆధ్వర్యంలో గురువారం పంచాయతీ కార్యదర్శులకు పథకాల అమలు తీరుపై అవగాహన కల్పించారు. బృందాల ఏర్పాటు, క్షేత్రస్థాయి పరిశీలన, లబ్ధిదారుల జాబితా తయారీ, గ్రామసభల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేందర్, తహసీల్దార్ భూపతి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వాలీబాల్ క్రీడాపోటీలు



క్రీడాకారులతో బాల్‌రెడ్డి, తదితరులు

గంభీరావుపేట: ముస్తాబాద్ మండలకేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న వాలీబాల్ క్రీడాపోటీలు గురువారం ముగిశాయి. ఈ పోటీల్లో ముస్తాబాద్ మొదటి బహుమతి, రామలక్ష్మణపల్లె జట్టు ద్వితీయస్థానంలో నిలిచారు. నగదు బహుమతులను బాల్‌రెడ్డి చేతుల మీదుగా విజేతలకు అందించారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందిస్తున్న తూడి లచ్చయ్య

బోయినపల్లి: మండలంలోని బూర్గుపల్లి గ్రామానికి చెందిన మార్గం రామస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. బాధిత కుటుంబానికి టీఎల్ యువసేన తరఫున తూడి లచ్చయ్య గురువారం రూ.10వేలు ఆర్థికసాయంగా అందించారు. కార్యక్రమంలో పెరుక మహేశ్, పెంచాల మహేశ్, నాగార్జున, కరుణాకర్, నరేశ్ తదితరులు ఉన్నారు.

వడ్లబస్తాల చోరీ.. ఒకరి రిమాండ్



పోలీసులు పట్టుకున్న వాహనం

వీర్నపల్లి: ఓ రైతు ఆరుబయట ఆరబెట్టిన వడ్లను దొంగిలించిన ఘటన వీర్నపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై ఎల్లయ్యగౌడ్ తెలిపిన వివరాలు. గంభీరావుపేట మండలం దమ్మన్నపేటకు చెందిన కుర్రోళ్ల స్వామి వీర్నపల్లి వారసంతలో ఉల్లిగడ్డలు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 6వ తేదీ రాత్రి అతని భార్య, అత్తతో కలిసి వీర్నపల్లి నుంచి కోరుట్ల వైపు వెళ్తున్న సమయంలో మండలంలోని శాంతినగర్‌లో మిల్కుల నర్సయ్య అనే రైతుకు చెందిన 14 బస్తాల వడ్లను దొంగిలించాడు. అక్కడే పక్కన ఉన్న బోరు స్టార్టర్, వైరును దొంగిలించి వాటిని కోరుట్లలోని అత్త వారింట్లో దాచిపెట్టాడు. దొంగిలించిన వడ్లను అమ్మేందుకు గురువారం తీసుకెళ్తుండగా గర్జనపల్లి స్తూపం వద్ద పోలీసులు వాహన తనిఖీల్లో పట్టుబడ్డాడు. విచారణలో వీర్నపల్లిలో వడ్లను దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. దీంతో వాహనాన్ని సీజ్ చేసి, కుమారస్వామిని రిమాండ్‌కు తరలించారు.

వేములవాడ సమాచారం



వేములవాడ రాజన్న సన్నిధిలో గురువారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 4 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	02	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	04	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	02	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	01	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	09	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	20	560
నందీశ్వర సూట్స్	04	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	28	448
పార్వతీపురం స్పెషల్	29	672
పార్వతీపురం సాధారణ	22	336

- వేములవాడ

నిధులు లేమి.. నిలిచిన నిర్మాణం

- రూ.15లక్షలతో మటన్ స్టాల్స్ నిర్మాణానికి తీర్మానం
- బిల్లులు రాక మధ్యలోనే వదిలేసిన కాంట్రాక్టర్లు
- ప్రధాన రహదారిపైనే మటన్ దుకాణాలు
- ఇబ్బంది పడుతున్న ప్రజలు



ప్రధాన రహదారిపైనే మటన్ మార్కెట్



ముళ్లపొదల మధ్య మటన్ స్టాల్స్ ఆవరణ

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని మటన్ దుకాణాల సముదాయం కోసం ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన స్టాల్స్ నిధులు లేమితో పనులు అర్ధంతరంగా నిలిచిపోయింది. ఫలితంగా నిర్మాణంలో ఉన్న ఆవరణ ప్రస్తుతం ముళ్లపొదలతో నిండిపోయింది. బైపాస్‌లోని ప్రధాన రహదారిపైనే మటన్ దుకాణాలు ఉండగా రోడ్డుపై వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నా అధికారులు ఏ మాత్రం పట్టింపులేకుండా వ్యవహరిస్తున్నారు. రోడ్డుకిరువైపులా మటన్ షాపులు ఉండడంతో ఆదివారం ఆ దారిగుండా వాహనాలు వెళ్లడం ఇబ్బందిగా మారింది. అప్పుడప్పుడు రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి.

జనాభా దృష్ట్యా
మండలకేంద్రంతో పాటు సమీప గ్రామాల్లో పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని గిద్దె చెరువు ప్రాంతంలో మటన్ స్టాల్స్ నిర్మించాలని 2020–21 సంవత్సరంలో అప్పటి గ్రామ పంచాయతీ పాలకవర్గం తీర్మానించింది. ఈ నేపథ్యంలో పంచాయతీ, ఉపాధిహామీ భాగస్వామ్యంతో రూ.15లక్షలతో స్టాల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ పనులను ఇద్దరు కాంట్రాక్టర్లు కొంతవరకు నిర్మాణం చేయగా, చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. బిల్లులు మంజూరు చేయాలని పలుసార్లు కాంట్రాక్టర్లు పంచాయతీ, ఈజీఎస్ అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేదు. దీంతో కాంట్రాక్టర్లు మధ్యలోనే పనులు వదిలేసి చేతులు దులుపుకున్నారు.

ముళ్ల పొదలతో నిండి..
మటన్ స్టాల్స్ నిర్మాణం చేయాల్సిన ఆవరణ నేడు ముళ్ల పొదలతో దర్శనమిస్తోంది. ప్రస్తుతం మటన్ షెడ్డు గురించి పట్టించుకునే వారే కరువయ్యారు. దీంతో కొందరు వారి మేకలకు షెడ్డుగా మార్కెట్ ఆవరణను వాడుకోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మటన్ దుకాణాలకు ప్రత్యేక మార్కెట్ లేకపోవడంతో రోడ్డుపైనే నిర్వహించడంతో సమీప కాలనీవాసులు, వాహనదారులు ఇక్కట్లకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మటన్ మార్కెట్ స్టాల్స్ నిర్మాణం పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బంది పడుతున్నాం



బైపాస్‌లోని ప్రధాన రహదారిపై మటన్ దుకాణాలు నిర్వహించడంతో సామాన్యులు ఇబ్బంది పడుతున్నారు. మటన్ స్టాల్స్ కోసం కేటాయించిన ప్రత్యేక స్థలంలో వెంటనే నిర్మాణ పనులు పూర్తిచేయాలి. కనీస సౌకర్యాలు లేకుండా రోడ్డుపైనే మటన్ కొనుగోలు చేస్తుండటంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.
– భూక్య రాజేశ్, రాజన్నపేట

సౌకర్యాలు కల్పించాలి



స్థానికంగా ఉన్న గిద్దె చెరువు ప్రాంతంలో అన్ని సౌకర్యాలతో మటన్ స్టాల్స్ ఏర్పాటు చేయాలి. రోడ్డుపై మటన్ విక్రయాలు కొనసాగించడం ఇబ్బందిగా ఉంది. తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న డబ్బాల్లో గంటల తరబడి కూర్చుండి మటన్ విక్రయిస్తున్నాం. చీకటయితే మటన్ విక్రయించేందుకు వీలుకావడం లేదు. వర్షాకాలంలో ఇబ్బంది పడుతున్నాం.
– సాయికుమార్, మటన్ వ్యాపారి, ఎల్లారెడ్డిపేట

ప్రతిపాదనలు పంపిస్తాం



మటన్ స్టాల్స్ నిర్మాణాలను పూర్తి చేయడానికి నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తాం. గిద్దె చెరువు ప్రాంతంలోనే మటన్ విక్రయించేందుకు చర్యలు తీసుకుంటాం. గ్రామ పంచాయతీలో నిధులు లేకపోవడం ఒకటైతే, ఉపాధిహామీ నుంచి సకాలంలో నిధులు రాక పనులు తాత్కాలికంగా నిలిచిపోయాయి.
– సత్తయ్య, ఎంపీడీవో, ఎల్లారెడ్డిపేట



కోనరావుపేట: మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో కొన్ని నెలలుగా కోతుల బెడద ఎక్కువ అవుతోంది. విద్యార్థులు పడేసిన ఆహారం కోసం గుంపులు గుంపులుగా వస్తుండడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. పాఠశాలలో కోతుల బెడదను నివారించాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : దివ్య శ్రీనివాస్, ఎఫ్ఎస్‌వో కోనరావుపేట. సెల్‌నంబర్: 9440853923

వాట్సాప్ చేయండి..
మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

క్యాలెండర్ ఆవిష్కరణ



వేములవాడ : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న విప్ ఆది శ్రీనివాస్, తదితరులు

వేములవాడ: డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ క్యాలెండర్‌ను ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ గురువారం ఆయన నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఇన్‌చార్జి మాసం శ్యామ్, శాతవాహన యూనివర్సిటీ ఇన్‌చార్జి బొజ్జ రాకేశ్ ముదిరాజ్, టీకుమల్ల ప్రదీప్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు నాగునూరి హరీశ్‌కుమార్, అరుణ, మహ్మద్ సోహెల్, శివకుమార్, అరవింద్, వంశీ, నీతిన్, సాయికిరణ్, మాసం సల్మాన్, మనోహర్, పొన్నులు తదితరులు పాల్గొన్నారు.
కోనరావుపేట: డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ (డీఎస్ఎఫ్) నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎరవెల్లి జగన్ మాట్లాడారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, సుద్దాల మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజయ్య, కాంగ్రెస్ నాయకులు అవురం సురేశ్, ఎరవెల్లి విజయ్ కుమార్, ఉస్మానియా యూనివర్సిటీ ఇన్‌చార్జి మాసం శ్యామ్, శాతవాహన యూనివర్సిటీ ఇన్‌చార్జి రాకేశ్ ముదిరాజ్, టీకుమల్ల ప్రదీప్ కుమార్, నగునూరి హరీశ్‌కుమార్, మహ్మద్ సోహెల్, నాయకులు శివ కుమార్, అరవింద్, వంశీ, నీతిన్, సాయి కిరణ్, మాసం సల్మాన్, మనోహర్, పొన్నులు తదితరులు పాల్గొన్నారు.



తంగళ్లపల్లి: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎస్సై రామ్మోహన్

తంగళ్లపల్లి: ఉస్మానియా యూనివర్సిటీ జాయింట్ యాక్షన్ కమిటీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎస్సై బి.రామ్మోహన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు

బోయినపల్లి: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద మండలానికి రూ.1.15 కోట్ల నిధులు మంజూరైనట్లు బీజేపీ మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్ గురువారం ప్రకటనలో తెలిపారు. 23 గ్రామాలకు ఒక్కో గ్రామానికి రూ.5లక్షల చొప్పున సీసీరోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. నిధుల మంజూరుకు కృషిచేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు పరశురామ్ కృతజ్ఞతలు తెలిపారు.

రామానుజమ్మకు సత్కారం

సిరిసిల్లకల్చరల్: వెటరన్ అథ్లెట్ టమటం రామానుజమ్మను జిల్లాలోని సీనియర్ సిటిజన్లు గురువారం సత్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చేపూరి బుచ్చయ్య, డాక్టర్ జనపాల శంకరయ్య మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు దొంత దేవదాస్, గజ్జెల్లి రాంచంద్రం, గౌరిశెట్టి ఆనందం, మాధవరావు, మాదిరెడ్డి అంజనీదేవి, గీత ప్రచార సమితి అధ్యక్షుడు కోడం నారాయణ, చిటికెన కనకయ్య, కిషన్, ప్రభాకర్, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.



కోనరావుపేట: మామిడిపల్లిలో సమావేశమైన పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కోనరావుపేట/చందుర్తి : కోనరావుపేట మండలంలోని బావుసాయిపేట ఉన్నత పాఠశాలలో 2008–09లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సమ్మేళనం మామిడిపల్లిలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో జరిగింది. ఒకరికొకరు ఆప్యాయంగా పలుకరించుకొని పాఠశాలలో చదివిన జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. చందుర్తి మండలంలోని ఎన్గల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2007–08లో చదివిన పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. సమావేశంలో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



చందుర్తి : ఎన్గల్‌లో సమావేశమైన పూర్వ విద్యార్థులు

కమిటీ ఎన్నిక
తంగళ్లపల్లి: జిల్లెల్ల గ్రామ శ్రీ సీతారాముల ఆలయ కమిటీ (రాముల బండ) నూతన కమిటీని గ్రామస్తులు ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడిగా దుబ్బాక రమేశ్‌ను మూడవసారి ఏకగ్రీవం చేశారు. కార్యక్రమంలో మాట్ల మధు, పబ్బతి విజేందర్ రెడ్డి, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.